# కర్నూలు | నంద్యాల వార్త

31 జనవరి 2026 | శనివారం | పేజీలు 4


## తిరుమల లడ్డు పై విషప్రచారం చేసిన వారి కుట్రలు బట్టబయలు.. : మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె జనవరి 30 ప్రభాతవార్త :**
దేవదేవుడైన శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై విష ప్రచారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల విష ప్రచారము సిబిఐ ఇచ్చిన నివేదికతో బట్టబయలైందని వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసిన వారు హిందూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఆంజనేయ స్వామి గుడిలో ఆయన కొబ్బరికాయలను కొట్టి కూటమి నాయకులు చేసిన విష ప్రచారాన్ని ఖండిస్తూ దేవుడే వారిని క్షమించాలని దేవుని వేడుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం దేవదేవుడు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన కూటమి ప్రభుత్వం కుటల రాజకీయాలకు దేవుళ్లను కూడా విడిచిపెట్టని కూటమి ప్రభుత్వం శ్రీవారి ప్రసాదం లడ్డులో జంతు కొవ్వు కలిసిందంటూ దుష్ప్రచారం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలికిన ఎల్లో మీడియా కు ఎటువంటి కల్తీ జరగలేదని కోర్టుకు తెలిపిన సిబిఐ వాంగ్మూలంతో బుద్ధి రావాలన్నారు సిబిఐ ఇచ్చిన నివేదికతో కూటమి ప్రభుత్వం కుట్రలన్నీ భగ్నం అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి రవి కుమార్ రెడ్డి యాగంటి పల్లె బండి బ్రహ్మానంద రెడ్డి జిల్లెల్ల శంకర్ రెడ్డి సన్నల జనార్దన్ రెడ్డి పత్తి రాముడు ఎర్రగుడి రామసుబ్బారెడ్డి సుదర్శన్ రెడ్డి సూర కిషోర్ నీలి శ్రీనివాసులు కుమ్మరి సురేష్ ఈశ్వర నాయక్ యన్నం సుబ్బారెడ్డి మధు కాటసాని రామకృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు (దేవుడు) జగదీశ్వరరెడ్డి యున్నూస్ గోపాల్ విడదల సత్యం రెడ్డి బండికారి వెంకటయ్య కొట్టే రవి ప్రసాద్ లియాకత్ కృష్ణ శంకర్ రెడ్డి అలీ హుస్సేన్ భాష వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, కాటసాని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బిజెపి నిండు సభలో నేతల మధ్య.. కుమ్ములాట..!?

**భారతీయ జనతా పార్టీలో అందరు కలిసికట్టుగా పని చేసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ అసెంబ్లీ స్థానాలలో అత్యధికంగా ఘనవిజయం సాధించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి పార్టీలో వర్గ విభేదాలు సీనియర్లకు విలువ లేకపోవడం పట్టు తప్పుతున్న బిజెపి నేతల తీరుపై మండల స్థాయి పార్టీ సీనియర్ లీడర్లు ఒంటెద్దు పొగడతో రాజకీయాలు కొనసాగిస్తున్నారనే తీరుపై ఏకంగా బిజెపి పార్టీ నిండు సభలో కుమ్ములాట ఆడిన సంఘటన శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో దశ దిశ కార్యక్రమం గందరగోళంగా మారింది పార్టీ నేతలు ఒకరిపై ఒకరు ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో పట్టణంలో సంచలనంగా మారింది**



**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త :**
పార్టీ క్యాడర్ ను కాపాడుకోవాల్సిన జిల్లా ముఖ్య నాయకుడు పై బిజెపి సీనియర్ నాయకుడు మాటల వివాదాస్పదాలు రగులుకోవడంతో నువ్వెంత నువ్వెంత అనుకుంటూ ఆత్మకూరు పట్టణంలో జరిగిన నిండు సభలో ఒకరిపై ఒకరు ఘర్షణకు పాల్పడిన సంఘటనలు బిజెపి పార్టీలో దుమ్ము దుమారమే లేపుతుంది క్రమశిక్షణ విలువతో కూడిన రాజకీయం చేయాల్సిన జిల్లా కీలక నాయకుడే పట్టు తప్పుతున్నాడని రాజకీయంలో ఎదురుదెబ్బలు తగలడం సర్వసాధారణమే జిల్లా వ్యాప్తంగా కీలక నేతగా వ్యవహరిస్తున్న ఆ నాయకుడి వ్యవహార శైలిపై చివరికి దాడులు చేసుకునే వరకు బిజెపి పార్టీలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు పార్టీలో క్రమశిక్షణతో విలువలతో పార్టీని బలోపేతం చేసుకుంటారా.. లేక ఒకరిపై ఒకరు నిండు సభలలో దాడులు చేసుకుంటారా అనే విషయాన్ని వేచి చూద్దాం



## బిజెపి పట్టణ, మండల అధ్యక్షులను.. మార్చే అధికారం జిల్లా అధ్యక్షులకు లేదు.

**: బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు కౌన్సిలర్ దయాసాగర్, కురువ బడే సాబ్‌లు కాదు.**



**ఎమ్మిగనూరు, జనవరి 30ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు బిజెపి అసెంబ్లీలో పట్టణ, మండల అధ్యక్షులుగా దయాసాగర్ కురవ బడే సాబ్ లను నియమించడం జిల్లా అధ్యక్షులుకు అధికారం లేదు అన్ని పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప, పార్లపల్లి వెంకటేష్, తొగట నరసింహులు, జగ్గాపురం చిన్న ఈరన్నలు అన్నారు. పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీలో క్రియాశీల కార్యకర్తల చేత భూత అధ్యక్షుల చేత గ్రామస్థాయి నుంచి మండల స్థాయిలో ఎన్నుకోన్నవారికి పార్టీ బాధ్యతలు ఉంటాయి. దురదృష్టవశాత్తు జిల్లా బిజెపి అధ్యక్షుడుగా ఉన్నటువంటి అకమ్మ తోట రామకృష్ణ ఈ మధ్యకాలంలో ఇచ్చినటువంటి ప్రకటనకి వివరణగా మేము సమావేశం పెడుతున్నాం. జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు జిల్లాలో పాల్పడుతున్నాడు. అందులో భాగంగా ఎమ్మిగనూర్ అసెంబ్లీలో కొందరికి పార్టీ పదవులని అమ్ముకుంటున్నాడు, ప్రశ్నిస్తున్న గ్రామా, మండల స్థాయి కార్యకర్తలు, నాయకులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపి క్రమశిక్షణ కలిగిన పార్టీ ప్రతి కార్యకర్త నాయకుడి సిద్ధాంతానికి లోబడి నడుచుకుంటాడు. పార్టీ ఆలోచనలను తూచా తప్పకుండా పాటిస్తాడు ప్రజలలోకి పార్టీ పరువు మరింత పెంచేలా ప్రయత్నం చేస్తాడు. కానీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న రామకృష్ణ పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఇక్కడ గ్రూపులు కట్టి పార్టీకి నష్టం జరిగే విధంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ విషయాన్ని మేము పార్టీ అధినేతకు మా రాష్ట్ర అధ్యక్షుడికి మిగిలిన పెద్దలకు కూడా తెలియజేశాం. పార్టీ సిద్ధాంతాలకు లోబడి ప్రజాస్వామ్య భద్రంగా కార్యకర్తల నుంచి బూతు స్థాయి నాయకుల నుంచి ఎన్నుకోబడ్డాం. మమ్మల్ని తొలగించే హక్కు అధికారం జిల్లా అధ్యక్షుడికి లేదు. జిల్లా అధ్యక్షుడి హోదా అడ్డం పెట్టుకుని రామకృష్ణ ఎన్నో అవినీతి కార్యక్రమాల జిల్లాలో చేస్తున్నాడు. ఈ విషయం ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం దృష్టిలో ఉంది. కర్నూలు జిల్లాలోని 32 మండలాల్లో ఉన్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం. క్రమశిక్షణతో ఉండి పార్టీని కాపాడుకుందాం. జిల్లాలో నాయకులు కార్యకర్తలు భయపడాల్సింది ఏమీ లేదు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణ, ఎమ్మిగనూరు రూరల్ బూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు భాగ్యమ్మ, అయ్యమ్మ , పార్టీ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ , వెంకటశర్మ , సీనియర్ నాయకులు ఘనప వీరేష్, ఆడిమి నరేంద్ర, ప్రధాన కార్యదర్శి చేనేత శివ, ప్రకాష్ రావు , ఓబిసి పట్టణ అధ్యక్షులు బండా రవి కుమార్, సంజీవులు, కనికే నాగరాజు, వీరేంద్ర ఎమ్మిగనూరు మండల కార్యకర్తలు ప్రధాన కార్యదర్శి విజయ మోహన్, ఏనుగు బాల తిప్పయ్య, దావీదు, శాంతి రాజు గౌడ్ , కురువ నరసింహులు, బినరసింహులు, జయరాముడు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ సిద్ధేశ్వరస్వామి రథోత్సవం

**– ఘనంగా వసంతోత్సవం**



**హొళగుంద, జనవరి 30, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొళగుందలో కొండ గుహల్లో వెలిసిన శ్రీ సిద్ధేశ్వరస్వామి మహా రథోత్సవ ఉత్సవాలు వసంతోత్సవం కార్యక్రమంతో శుక్రవారం ఘనంగా ముగిశాయని ఆలయ వంశ పారం ధర్మకర్త రాజాపంపన్నగౌడ్, శివశంకర్‌గౌడ్, అమర్‌గౌడ, రాజా సిద్ధార్థగౌడ్, హరీష్‌గౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్వామివారి మూల విగ్రహాలను పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక దేవాలయం నుంచి ఊరేగింపుగా బస్టాండులో ఉన్న కళ్యాణ మండపం వద్ద కాసేపు ఉంచి గ్రామ పురవీధులగుండా ఊరేగింపు సాగించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఉత్సవ విరమణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగించడంలో సహకరించిన పోలీసు సిబ్బందికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజాపంపన్నగౌడ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదోనిలో రెస్క్యూ ఆపరేషన్..

**: 21 మంది ఒరిస్సా కార్మికులను కాపాడిన రెవిన్యూ మరియు పోలీస్ యంత్రాంగం**



**ఆదోని క్రైమ్ జనవరి 30, ప్రభాతవార్త:**
ఆదోని మండల పరిధిలోని నాగలాపురం గ్రామం పరిధిలో ఇటుకల బట్టీలో మగ్గుతున్న 21 మంది ఒరిస్సా కార్మికుల కష్టాలు ఎట్టకేలకు ముగిశాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్ వెనుక ఒక పెద్ద నెట్‌వర్క్ పని చేసింది. వెట్టిచాకిరీపై ఒరిస్సాలోని ఎన్జీవోలకు సమాచారం అందించారు కార్మికులు. అనంతరం వారు వెంటనే విజయవాడలోని ఎన్జీవో ప్రతినిధులను సంప్రదించారు. విజయవాడ ఎన్జీవోల సమన్వయంతో విషయం ఆదోని అధికారుల దృష్టికి చేరింది. దీంతో తక్షణమే ఎమ్మార్వో శేష ఫణి, పోలీసులు, సంబంధిత అధికారులు కలిసి నాగలాపురం సమీపంలోని ఇటుకల ఫ్యాక్టరీకి చేరుకున్నారు. అక్కడ క్షేత్రస్థాయిలో పరిశీలన జరపగా కార్మికుల దయనీయ స్థితి వెలుగుచూసింది. బట్టి నిర్వాహకులు వారికి సరిగ్గా డబ్బులు ఇచ్చేవారు కాదని, కేవలం తినడానికి వారానికి 450 రూపాయలు మాత్రమే ఇచ్చి వెట్టిచాకిరీ చేయించుకునేవారని సమాచారం. అవసరానికి డబ్బులు అడిగినా నిర్వాహకులు కనికరించేవారు కాదు. ఈ క్రమంలో అధికారులు అక్కడ ఉన్న 21 మంది కార్మికులను మహిళలు, పిల్లలు, పురుషులు సురక్షితంగా విడిపించుకొని వచ్చారు. ప్రస్తుతం ఆ కార్మికులందరినీ ఆదోని పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో ఉంచి, వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించారు. శనివారం నాడు వారిని ఒరిస్సాలోని తమ స్వగ్రామాలకు పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ విషయంపై శనివారం నాడు సబ్ కలెక్టర్ మిగతా వాళ్ళ దృష్టికి తీసుకెళ్లి ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## రెవెన్యూ శాఖపై.. విశ్వాసం పెరగాలి

**: సర్వేకు డబ్బులు తీసుకోవడం తప్పు**
**: రైతులతో మర్యాదగా వ్యవహరించాలి**
**: రీ-సర్వేలో పారదర్శకత తప్పనిసరి**



**కర్నూలు, జనవరి 30, ప్రభాతవార్త :**
జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో సానుకూల భావన ఏర్పడాలంటే ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ-సర్వే, ఎఫ్-లైన్, ఐవిఆర్ఎస్ కాల్స్ తదితర రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్-లైన్‌లో ఉన్న అన్ని అర్జీలను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, అర్జీదారులకు అనవసర ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. రైతుల భూములకు సంబంధించిన పనుల విషయంలో ముందస్తు నోటీస్ ఇచ్చిన తర్వాతే ఫీల్డ్‌లోకి వెళ్లాలని, రైతుల హక్కులు మరియు గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందిపై ఉందన్నారు. రైతులతో ఎప్పుడూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ప్రతి రోజు తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని, గ్రామంలో హాజరు నమోదు చేసిన తర్వాతనే ఫీల్డ్‌కు వెళ్లాలని ఆదేశించారు. విధుల పురోగతిపై ప్రతిరోజూ సంబంధిత తహశీల్దార్‌కు నివేదిక సమర్పించాలని, హాజరు మరియు రిపోర్టింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీ-సర్వే ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని, చిన్న పొరపాట్లు కూడా భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారితీయవచ్చని కలెక్టర్ సూచించారు. రీ-సర్వే సందర్భంగా డబ్బులు అడుగుతున్నారనే ఐవిఆర్ఎస్ కాల్స్ రిపోర్టులు అందుతున్నాయని, ఇటువంటి చర్యలను తక్షణమే సరిదిద్దుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రైతు-ప్రభుత్వం మధ్య ఉన్న సమస్యలను డెస్క్‌టాప్ విధానంలో పరిష్కరించాలని, ప్రభుత్వ సర్క్యులర్లు, ఆదేశాలను అనుసరిస్తూ స్పీకింగ్ ఆర్డర్స్ జారీ చేయాలని తెలిపారు. విస్తీర్ణంలో తేడాలు వచ్చినప్పుడు రైతుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి ఎండార్స్‌మెంట్ ఇచ్చి, వారికి పూర్తిగా వివరించి సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ అజయ్ కుమార్, తహశీల్దార్ శేషఫణి, డిప్యూటీ తహశీల్దారులు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌కాల్‌తోనే ప్రజల సమస్యలు : మంత్రి ఫరూక్

**నంద్యాల, జనవరి 30,ప్రభాతవార్త ప్రతినిధి:**
సమస్యలు తీర్చలాని ప్రజలకు మంత్రి ఫరూక్ ను ఆశ్రయిస్తే వెంటనే స్పందించి సమస్యకు మూలం ఎక్కడ ఉన్నదని అడిగి తెలుసుకుని వెంటనే ఆమూలం వద్దకు ఫోన్ మ్రోగిస్తున్నారు. దీనితో సమస్యలంటు వచ్చిన జనం సంబరంతో ఇళ్లకు



వెళ్లుతున్నారు. రాష్ట్ర న్యాయ ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ శుక్రవారంతన పార్టి కార్యాలయమైన రాజ్‌థియేటర్‌లో ప్రజాదర్బారు నిర్వహించారు. ఈ దర్బారుయు నియోజక వర్గంలోని నలుమూలల నండి తరలి వచ్చి వారి సమస్యలను మంత్రికి విన్నవిస్తున్నారు దీనితో నేనున్నాంటు మంత్రి వెంటనే స్పందిస్తు వారి సమస్యకు ఫోన్‌కాల్‌తో పరిస్కారము చూపించారు.

## మానసిక ఉల్లాసానికి.. ఉద్యానవనాల అభివృద్ధి

**– మంత్రి టీజీ భరత్**

**కర్నూలు మున్సిపల్. జనవరి 30, ప్రభాతవార్తః**
నగర ప్రజల మానసిక ఉల్లాసం, ఆహ్లాదకర వాతావరణం కోసం ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని వీనస్ కాలనీ పార్కులో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణం థెరప్యూటిక్ గార్డెన్ (పంచతత్వ నడకమార్గం) నడక బాట, గ్రీనరీ ఏర్పాటు, 168 అడుగుల జాతీయ జెండా నిర్వహణ సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో ప్రజలకు ప్రశాంతత, ఆరోగ్యకర జీవనశైలీ అందించడంలో ఉద్యానవనాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు, నిత్యం వినియోగించుకునేలా అన్నిమౌలిక సదుపాయాలతో పార్కులను అభివృద్ధిచేస్తున్నామని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా నగరంలో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. నగరంలో రూ.25.25 కోట్ల సాధారణ, రూ.4.16 కోట్ల 15వ ఆర్థికసంఘం, రూ.40 లక్షలు "కుడా" నిధులతో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని త్వరలో కర్నూలు నియోజకవర్గ పరిధిలో కొత్తగా 6 పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తిచేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీ క్రిమ్ (ఎల్ఆర్ఎస్) బిల్డింగ్ ఫినలైజేషన్ (బిపిఎస్) పథకాల ద్వారా అక్రమ లేఅవుట్‌లు, అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబదీకరించుకునేలా అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈ కృష్ణలత, టీపీఈలు పవన్, రాజేష్, బి ఉదయ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలను లక్షాధికారులుగా చేయడమే ప్రభుత్వం లక్ష్యం

**: డ్వాక్రా మహిళల ఆర్థిక అబివృద్ధికోసం తృప్తి క్యాంటిన్**

**నంద్యాల, జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:**
డ్వాక్రా మహిళల ఆర్థికాబివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తృప్తి క్యాంటిన్లను ఏర్పాటు చేస్తుందని వారి లక్ష్యాదికారులుగ చేయడమే మా ప్రభుత్వం ద్యేయమని రాష్ట్ర ముస్లీంమైనార్టిశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు.శుక్రవారము నంద్యాల కలెక్టరు కార్యాలయ ప్రాంగణములో మెప్మా అద్వర్యంలో ఏర్పాటు చేసినతృప్తి క్యాంటిన్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ వాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ కలెక్టరుతో కలిసి లాంచనంగా ప్రారంబించారు. ఇందులో జేసి కార్తీక్ ఇతరులు పాల్గొన్నారు.ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఉపాది అవకాశాలుకల్పించాలనే



ఉద్దేశ్యంతో మెప్మాద్వారా తృప్తి క్యాంటిన్ ప్రారంబించామని తెలిపారు.జ ఈక్యాంటిన్ ను హైవే రోడ్డు సమీపములోని అనుకూల ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. ఇది 24గంటల పాటు పని చేస్తుందని చెప్పారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలోబస్సుల రాక పోకలు ఎక్కువగా ఉండటముతో క్యాంటిన్‌కు మంచి అదరణ లబిస్తుందన్నారు. రోజుకు రూ 30000వేల నుండి 40000వేరకు అదాయం వచ్చేలా రుచికరమైన టిఫన్ బోజనాలను తయారు చేసి విక్రయించాలనిడ్వాక్రా మహిళలకు మంత్రి సూచించారు.మహిళల . అబివృద్దికి అనుకూలమైన స్థలాన్ని కేటియించినట్లు కలెక్టరు జేసిలు మంత్రి తెలిపారు. గతవారం కలెక్టరు కార్యాలయం ప్రాంగణములో అరకు కాఫీ, షాప్ కూగ ప్రారంబిచామని గుర్తు చేశారు. ఈ అవకాశాలను సద్వినియోగము చేసుకుని ద్వాక్రి మహిళలు అర్థికంగా ఎదగాలని రాబోవు రోజుల్లో తృప్తిక్యాంటిన్ దినదినాబివృద్ధి చెందాలని మంత్రి అకాంక్షించారు అనంతరము కలెక్టరుమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అలోచన మేరకు రూరల్,అర్బన్ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి వారిని లక్ష్యాదికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రదాన లక్ష్యమని తెలిపారు. ఇందులో బాగంగనే తృప్తి క్యాంటిన్ ప్రారంబించామని చెప్పారు.

## బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ పై.. దాడి..!

**: టీఎం రమేష్ మాదిగ పై ట్రాక్టర్‌తో.. ఢీ కొట్టిన దుండగులు**

**తుగ్గలి జనవరి 30 ప్రభాతవార్త :**
తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామం సమీపంలోని బొంతిరాళ్ల రోడ్డు గుండా సాయంత్రం ఇంటి నుంచి వాకింగ్ బయలుదేరిన ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ ను అదే గ్రామానికి చెందిన కొంతమంది ముస్లిం యువకులతో పాటు మరి కొంతమంది కలిసి ఆయన వెనుక నుంచి ట్రాక్టర్ తో ఢీ కొట్టి స్పృహ తప్పిపోయిన ఆయనను రాడ్లతో కొట్టి పారిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం ఆయనను మెరుగైన చికిత్స కోసం హుటా హుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.





## శ్రీగిరిలో వైభవంగా.. స్వర్ణరథోత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి30, ప్రభాతవార్త :**
శ్రీగిరి క్షేత్రంలో అరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని శుక్రవారం నాడు బంగారు రథంపై శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపారు.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం,విశేష పూజలు చేసారు.అనంతరం స్వర్ణరథంపై కొలువై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు పూజాదికాలు నిర్వహించారు.ఈ పూజాదికాలకు ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.గంగధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నందిమండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాలు కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు,ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, ధర్మకర్తల మండలి సభ్యులు,వేదపండితులు,పలువురు శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన గ్రామీణ క్రీడా సంబరాలు

- మన ఊరు .. మన జాతరకు సర్వం సిద్ధం



**కోడుమూరు, జనవరి 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జాతర ఉత్సవాల సందర్భంగా మన ఊరు .. మన జాతర స్టీరింగ్ కమిటి ఆధ్వర్యంలో సాగే క్రీడా సంబరాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల్లో క్రీడా కమిటి వారు వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు ప్రారంభించారు. ఈ పోటీలకు 223 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే వకృత్త పోటీలకు 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా కమిటి నిర్వాహకులు నర్రా నాగేశ్వరరావు,ఎం.ప్రభాకర్,దయాకర్, ఏకాంబరం, పాఠశాల అధ్యాపకులు సురేంద్ర, గాజులక్రిష్ణమోహన్ పాల్గొన్నారు. కాగా పోటీల్లో ఇప్పటికే స్థానిక ఎస్ఆర్‌టి క్రీడా మైదనాంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా క్రీడా కమిటి నిర్వాహుకులు సంబరాలకు సర్వం సిద్ధం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50వేలను పాలవారి భాస్కరరెడ్డి అందజేయనుండగా ద్వితీయ బహుమతిని 2003-04 ఎస్.ఎస్.సి బ్యాచ్ వారు అందజేయనున్నారు. అదే విధంగా ఈ నెల 30వ తేదిన వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను రెండు విభాగాలుగా జరుపుతున్నారు. జూనియర్స్,సీనియర్స్ గా విభజించి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి రెండువిభాగాలకు 1నుంచి6 బహుమతులను ఇస్కాన్ సేవా సమతి అమడగుంట్ల మద్దిలేటికి చెందిన తల్లీతండ్రీ గార్లైన అమడగుంట్ల ఎల్లమ్మ,అమడగుంట్ల పెద్ద సోమన్నల స్మారకార్థం అదజేయనున్నారు. అదే రోజున వకృత్వ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారికి బి.సి రాజు బహుమతులను అందజేయనున్నారు. చిత్రలేఖన పోటీలను కోడుమూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు బిజెపి పార్టీ ప్రతినిధులు అందజేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదిన ఉదయం స్థానిక కోట్ల సర్కిల్ నుంచి సంత మార్కెట్ వరకు స్లొసైకిల్ రేస్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కురువ తలమారి సావిత్రమ్మ స్మారకార్థం కురువ తలమారి వెంకటేశ్వర్లు బహుమతులుగా కొత్త సైకిల్‌తో పాటు రెండవ బహుమతిగా మూడు వేలు,తృతీయ బహుమతిగా రెండు వేల రూపాయలను అందించనున్నారు. అదే రోజున స్థానిక ధీక్షా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను రెండు విభాలుగా నిర్వహిస్తారు. మొదటి విభాగంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతులుగా మూడువేలు,రెండవ బహుమతులుగా రెండు వేల రూపాయలను అందజేస్తారు. అదే విధంగా రెండవ భాగంలో కూడా నగదు బహుమతులను అందజేస్తారు. ఈ బహుమతులను పి.శ్యామారావు సి.ఐ (ముదిగుబ్బ సర్కిల్ సత్యసాయి జిల్లా ) అందజేయనున్నారు. అదే రోజు ఉమ్మడి జిల్లా స్థాయి కబాడీ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య 25వేల రూపాయలను,రెండవ బహుమతిగా 15వేల రూపాయలను తిమ్మారెడ్డి ఎల్.ఐ.సి, మూడవ బహుమతిగా కామర్తి లింగ మూర్తి పది వేల రూపాయలను అందజేస్తారు. అదే విధంగా అదే రోజున ఓపెన్ షటీల్ బ్యాట్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పది వేల రూపాయలను స్థానిక మావిజయమ్మ ఆసుపత్రి నిర్వాహకురాలు అందజేయనున్నారు. అదే విధంగా రెండవ బహుమతి ఏడువేల ఐదు వందల రూపాయలను మా విజయమ్మ ఆసుపత్రి వారి అందజేస్తారు. మూడవ బహుమతిగా శ్రీ లక్ష్మీఎలక్ట్రిషియన్ వారు 5వేల రూపాయలను, నాల్గవ బహుమతిగా టీచర్ నీలకంఠం 3వేలరూపాయలను అందజేయనున్నారు. అలాగే 2వ తేదిన ఉదయం కోట్ల సర్కిల్ నుంచి సంత మార్కెట్ వరకు గోనె సంచితో పరుగెత్తే పోటీలను నిర్వహిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 3వేల రూపాయలను దస్తగిరి,రెండవబహుమతిని వైష్ణవి పేయింట్స్ వారు 2వేల రూపాయలను,మూడవ బహుతిగా వెయ్యి రూపాయలను అందజేస్తారు. అలాగే అదే రోజున కోడుమూరు పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలుర విభాగం వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి మొదటి బహుమతిగా 30వేల రూపాయలను దివంగత రాజవర్ధన్‌రెడ్డి స్మారకార్థం వెంకటగిరి రాజు అందజేస్తారు. అదే విధంగా రెండవ బహుమతిగా 15వేల రూపాయలను కోడుమూరు ఎస్.బి.ఐ వారు,మూడవబహుమతిగా యూనియన్ బ్యాంకు 10వేల రూపాయలు,నాల్గవ బహుమతిగా 5వేల రూపాయలను చంద్రశేఖర్ అందజేయనున్నారు. అలాగే మహిళల విభాగంలో జరిగే వాలీబాల్ పోటీలల్లో మొదటి విజేతకు 20వే రూపాయలను దివంగత రాజవర్ధన్‌రెడ్డి స్మారకార్థం నాటూరు దావుద్,రెండవ బహుమతిని కోడుమూరు పోలీస్ సర్కిల్ వారు 15వేల రూపాయలు,మూడవ బహుమతిగా 10వేల రూపాయలను స్థానిక ఎక్సైజ్ శాఖ,నాల్గవ బహుమతిగా 5వేల రూపాయలను కోడుమూరు పోలీస్ సర్కిల్ వారు అందజేయనున్నారు. అదే విధంగా రుచి తిండి వీరుల పోటీలను స్థానిక ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేస్తారు. తప్పెట పోటీలను స్థానిక లాయర్ జి.పవన్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3వేలు, రెండవ బహుమతిగా 2వేలు,మూడవ బహుమతిగా వెయ్యి రూపాయలను అందజేస్తారు. చిన్నారి ముద్దు పాపల పోటీలను స్థానిక సాక్రె వీరన్న నిర్వహిస్తున్నారు. ముగ్గుల పోటీలను మల్లేపోగు కౌలుట్ల నిర్వహిస్తున్నారు. పొట్టేళ్ల పోటీలను స్థానిక విష్ణుసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వాటికి మొదటి బహుమతిగా 20వేల రూపాయలు,రెండవ బహుమతిగా 10వేల రూపాయలు,మూడవ బహుమతిగా 5వేల రూపాయలను అందజేయనున్నారు. అలాగే మ్యూజికల్స్ చైర్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను రెండు విభాగాలల్లో నిర్వహిస్తున్నారు. శ్రీమతి లింగం రాజేశ్వరమ్మ స్మారకార్థం నిర్వహించే పోటీలల్లో గెలుపొందిన విజేతలకు లింగం బాలక్రిష్ణయ్య నగదు బహుమతులను అందజేస్తారు. ఈ క్రీడలల్లో ముగింపుగా నిర్వహించే చివరి అంకంగా జరిగే డాన్స్ బేబి డాన్స్ పోటీలను స్థానిక ఫోటోగ్రఫీ,వీడియో గ్రఫీ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీలల్లో గెలుపొందిన విజేతలకు అందించే బహుమతుల ప్రధానోత్సవాలను జాతర క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల స్టీరింగ్ కమిటి వారు డాన్స్ ప్రోగ్రాంలో ప్రోత్సాహకులతో అందించనున్నారు.

## 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, జనవరి 30,ప్రభాతవార్త:** లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతు ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మెకు సంభంధించి స్థానిక మార్కెట్‌యార్డు రాము, సివిల్ సప్లై డి.టి.చంద్రశేఖర్ లకు నోటీలను వారికి అందజేశారు. ఈ సంధర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకునన 44 చట్టాలను నాలుగు కోడులుగా చేసి యజమానులకు అనుకూలంగా ఉండేలా కార్మికుల శ్రమను దోచుకోవడం వీలుగా ప్రధాని నరేంద్రమోడీ వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం స్కీం వర్కర్లను నియమిస్తే రాష్ట్రంలో వారిని అనేక కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటూ వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు..ఆశ, అంగన్వాడీ, స్కీం వర్లకు సమాన పనికి సమావేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, వివిధ కార్మిక హమాలీలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం



**వెలుగోడు,జనవరి 30,ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రపంచ కుష్టివ్యాధి దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ వాలెంటరీ హెల్త్ అసోసియేషన్ సహకారంతో స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ చేసి ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతు కుష్టువ్యాధి బ్యాక్టీరియావల్ల వస్తుందని ఇది చర్మం మరియు నరాలపై ప్రభావం చూపిస్తుందని, ఈ వ్యాధి తెలిసిన వెంటనే చికిత్స తీసుకుంటే తగ్గుతుందని, ఇది ప్రమాదకరమైన వ్యాధి కాదని, దీనిపై అవగాహాన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. డా.పి.జహీర్ వలి, డా.నజీర్ అహ్మద్, డా.శ్రీదేవి, శ్రీనువాసులు, స్టార్ యూత్ అసోసియేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఖాదర్‌వలి. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కారించాలి



**ఆస్పరి,జనవరి 30,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఎస్‌టియు జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులు నాగేంద్రప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆఆయన మాట్లోడుతు ఎస్టీయు ఏపి చేపట్టిన దశల వారి పోరాటం చేస్తామన్నారు. పిఆర్‌సి కమిటీ ఏర్పాటు, ఐ ఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు హామీలు అమలు చేయాలని జిల్లా నాయకులు డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు ఉరుకుంద, రామాంజిని, సీనియర్ నాయకులు ఎం.శ్రీనువాసులు, జ్యోతిమూర్తి, లక్ష్మిపతి, నరసింహులు, గోరంట్లయ్య, నాగరాజు, కేశవులు, రాజశేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళబావాపురంలో భారీగా బెల్లం ఊట ధ్వంసం



**నందికొట్కూరు,జనవరి 30,ప్రభాతవార్త:** కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆర్.హానుమంతరావు, ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమర్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు, ఎస్సైలు జఫరుల్లా,, బాష్యం శ్రీనువాసులు, కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఐ. మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి భారీగా బెల్లం ఊటను ధ్వంసం చేసి నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో దాసిరి వంశీ అనే వ్యక్తి నుంచి 8 లీటర్ల నాటుసారా పట్టుకొని కేసు నమోదు చేశామని, అలాగే కోళ్ళబావపురం గ్రామ సమీప అటివి ప్రాంతంలో 30 ప్లాస్టిక్ బిందెలలో 450 లీటర్ల నాటుసారా తయారీకి సిద్దం చేసిన బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విబిజి రంజీ పథకం రద్దు చేయాలి



**ఆస్పరి,జనవరి 30,ప్రభాతవార్త:** కేంద్రం నూతనంగా ప్రవేశపెట్టిన విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సామూహిక నిరసన దీక్షలను ప్రారంభించారు. వారు మాట్లాడుతు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబీజి రాంజీ అని పేరు మార్పు చేయడం గాంధీజీని అవమానించడమేనని, దేశ స్వాతంత్రం కోసం పోరాడి స్వాతంత్రం తెచ్చిన గాంధీజీ పేరు మార్చడం ధుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. పాత పథకం పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. పార్టీ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, బ్రహ్మాయ్య, బడేసాహెబ్, కృష్ణ, రంగన్న, ఏఐటియుసీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ మండల సమాయ కార్యదర్శి రామచంద్ర,రాఘవేంద్ర, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆదోని కిడ్డీస్ పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు



**ఆదోని క్రైమ్, జనవరి 30, ప్రభాతవార్త:** స్వచ్ఛ్ సర్వేక్షణ్2025లో భాగంగా మున్సిపల్ కమీషనర్ మరియు ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు కిడ్డీస్ పాఠశాలలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఐ.ఇ.సి కో ఆర్డినేటర్ జయకృష్ణ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, చెత్తను తడి, పొడి రకాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించడం ద్వారా సంపదను ఎలా సృష్టించవచ్చో వివరించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ వ్యూ ప్రతినిధి అమర్ ప్రకాష్, శానిటరీ సిబ్బంది మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ కి ఘన నివాళీలు



**నందికొట్కూరు, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ 78వ వర్ధంతి పురస్కారించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళీలు అర్పించారు. శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమిశెట్టి జయ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీనువాసులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం రోగులకు, అనాధలకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. సంఘం కోశాధికారి వీరబొమ్మ శ్రీనువాసులు, మాకం సుబ్బయ్య, ఈపూర్ జనార్ధన్, సర్విశెట్టి పార్ధసారథి, మాలే రాజేష్, బండారు రమణయ్య, కల్కి శేషయ్య, మద్దాల నాగప్రసాదు, కొండా శరత్, ఆర్వేటి సతీష్, అయ్యపుశెట్టి, సేగు నాగరాజు, ఉమామహేశ్వరయ్య, ఆరవేటి నారాయణ పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్‌లను కేంద్ర ఓబీసీ లో చేర్చాలి



**తుగ్గలి,జనవరి 30,ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్ లను ఎబీసీ జాబితాలో చేర్చాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ కు వీరశైవ లింగాయత్ సాధికారిక రాష్ట్ర సభ్యుడు బాదాడ కౌశిక్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు లింగాయత్ లింగ బలిజలను ఓబీసీలో చేర్చక పోవడం వలన విద్యా ఉపాధి అవకాశాల్లో నష్టపోతున్నామని, వీరశైవ లింగాయత్ లు వెనుకబడిన అతి బీదరికంలో ఉన్నారని ఆయన ఎమ్మెల్యే కు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పంధించిన ఎమ్మెల్యే ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళా_్తనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణ గౌడ్, దండి మల్లికార్జున పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేయడంపై పోలీసులకు ఫిర్యాదు



**నందికొట్కూరు, జనవరి 30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామరావు ను అవమాన పరుస్తూ సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై టిడిపి నాయకులు బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఎస్సై మేరీ జయంతి కి ఫిర్యాదు చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతు ఎక్స్ వేదికలో కళ్యాణ్‌బాబు ఫాన్ అకౌంట్‌లో పోష్టు చేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హారిసర్వోత్తమరెడ్డి, మాజీ సర్పంచ్ ఖలీలుల్లా బేగ్, నాయకులు లక్ష్మినారాయణ, ఖాజామోహిద్దీన్, లాడెన్, మద్దిలేటి పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారం కోసం పనిచేస్తా



**ఆదోని, జనవరి 30 ప్రబాతవార్త :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రతి శుక్రవారం లాగానే ఖిఖిప్రజా దర్బార్‌ఖిఖి కార్యక్రమం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అది .కారిక కార్యదర్శి పిఎ శ్రీ విజయశేఖర్ మరియు బీజేపీ ముఖ్య నాయకులు ప్రజాదర్బార్ లో ఫిర్యాదులను తీసుకోవటం జరిగింది. అందులో భాగంగా సదాపురం ,మండగిరి గ్రామాలకు సంబంధించినటువంటి హాలో భూవివాదాలపై, భూ కబ్జాలపై, ఇంటి పట్టాల విషయంలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదులు రావడం జరిగిందని తెలియజేశారు. వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి సహకారంతో అధికారుల పర్యవేక్షణలో ఫిర్యాదుల పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు. బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్,కౌన్సిలర్ సురేష్,బీజేవైఎం సౌత్ మండల అధ్యక్షులు ఈశ్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖేష్,నాయకులు దుర్గా ప్రసాద్,రాజు పాల్గొన్నారు

## ప్రజలుపిఆర్ టీయూ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, జనవరి 30, ప్రభాతవార్త :** పట్టణంలో పిఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 వతేదీ ఉదయం 10, నుంచి మధ్యాహ్నం 3, వరకు, థెరీసా జూనియర్ కాలేజీ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు శుక్రవారం పి ఆర్ టి యు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష తెలిపారు సుశ్రుత ఫౌండేషన్, ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో వేరికో వీన్స్ ఇతర వ్యాధులకు సంబంధించిన ప్రముఖ వైద్యులు హైదరాబాద్ నుండి వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేస్తారు అని తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను థెరీసా విద్యా సంస్థల డైరెక్టర్ సాయి ప్రణీత్, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని ఆత్మకూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఆర్‌టియు ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి ప్రదీప్ కుమార్, జి హనుమంతు, పి.నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, దామరేకుల రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, పాములపాడు మండల అధ్యక్షుడు ఎ సాంబ శివుడు, మండల, జిల్లా కార్యవర్గ సభ్యులు సలీం, ఖాజా, శ్రీను, పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 30, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు కె.లక్ష్మిఅపర్ణ దంపతులు రూ.1,00,005/-ల విరాళమును పర్యవేక్షకులు కె.అయ్యన్న అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చెందండి



**పత్తికొండ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :** ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం చేపట్టే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు అభివృద్ధి చెందాలని పత్తికొండతాసిల్దార్ హుస్సేన్‌సాహెబ్ ప్రజలతో అన్నారు. శుక్రవారం పత్తికొండ మండల పరిధిలోని పందికోన గ్రామంలో నీ ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పత్తికొండ తాసిల్దార్, టిడిపి నాయకులు చిన్నమనాయుడు ఆధ్వర్యంలో పౌర హక్కులు,రాజ్యాంగ పరిరక్షణ,ప్రభుత్వ సంక్షేమపథకాలపై అవగాహన సదస్సును ప్రజలతో నిర్వహించారు. హాజరైన పత్తికొండ సిఐ జయన్న మాట్లాడుతూ సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమకు తెలియని నెంబర్లనుండి వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ లోకి వచ్చే లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, తెలియని వారికి బ్యాంకు వివరాలు ఓటిపి, పిన్ నెంబర్లు,ఆధార్ నెంబరు వివరాలు తెలియజేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్ ఐ శ్రీనివాసులు,హాస్టల్ వార్డెన్ లు నాగరాజు పావని, ప్రజలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**దేవనకొండ, జనవరి 30, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఎస్టీయూ నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీధర్ మాట్లాడుతూ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు హామీలను అమలు చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కారమయ్యేంతవరకు దశలవారీగా పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. దేవనకొండమండల ఎస్టీయూ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మల్లికార్జునయ్య, వినోద్ కుమార్, మండల ఆర్థిక కార్యదర్శి జయన్న,జిల్లా కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అంతరిక్షం అవకాశాలు అనే అంశంపై విశిష్ట ఉపన్యాసం



**కర్నూలు విద్య, జనవరి 30, ప్రభాతవార్త:** నగరంలోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతరిక్షం అవకాశాలు అనే అంశంపై విశిష్ట ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్య క్రమానికి చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేథమెటిక్స్ సైన్సెస్ నుండి డా.జ్యోతిర్మయి దేబ్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నక్షత్రాల నుండి మరణం వరకు డా.దేవనాథ్ తన ప్రసంగంలో అంతరిక్షంలోని నిగూఢ రహస్యాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా నక్షత్రాల పరిణామం, ఒక నక్షత్ర పుట్టుక నుండి ఆది అంతమయ్యే వరకు వివిధ దశల్లో జరిగే మార్పులను విశ్లేషించారు. అణు గడియారాలు, న్యూట్రాన్ స్టార్స్ నుండి వెలువడే పల్స్ అధారంగా అణు గడియారాలు (అటామిక్ క్లాక్) ఎలా పనిచేస్తాయో వివరించి విద్యార్థులను అకట్టుకున్నారు. డిగ్రీస్థాయిలో భౌతికశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేయడం ద్వారా అంతరిక్ష పరిశోధనా రంగంలో అద్భుతమైన ఉన్నత చదువులు, ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమాన్ని భౌతిక విభాగాధిపతి డా.ఎం శారద సమన్వయం చేయగా అధ్యాపకులు డా.ఎం పద్మావతి, డాక్టర్ సుధాకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు. అంతరిక్షంపై ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నందుకు విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీడీఎంఏచే కమిషనర్‌కు బెస్ట్ ఫార్మామెన్స్ అవార్డు



**బేతంచెర్ల, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటిల్లో పారిశుద్ధ్య అంశాలపై ఐఈఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచారంతో బేతంచెర్ల మున్సిపాలిటి కమిషనర్ జి హరిప్రసాద్ సీడిఎంఏ వారు బెస్ట్ ఫార్మామెన్స్ అవార్డును శుక్రవారం అందజేశారు. అనంతపురంలో జరిగిన రీజినల్ సమీక్ష సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ ఫార్మమెన్స్ కనబరిచిన 10 మంది కమిషనర్లలో బేతంచెర్ల కమిషనర్ జి హరిప్రసాద్ 9వస్థానంలో నిలిచారు. పారిశుద్ధ్య అంశాల్లోని 24 గంటల్లో చెత్త సేకరణ, నివాస గృహల పక్కనున్న చెత్త కుప్పల తొలగింపు, మురుగుకాల్వల పరిశు భ్రత, పబ్లిక్ మరుగుదొడ్ల నిర్వహణ అంశాలపై బెస్ట్ ఫార్మమెన్స్ అవార్డు అందుకోవడం పట్ల మున్సిపాలిటి పాలక మండలి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన లావణ్యకు ఘన సన్మానం



**దేవనకొండ, జనవరి 30, ప్రభావతార్త;** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్‌కు ఎంపికైన కె.లావణ్యను ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం ఎఫ్ఐ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశానికి పాఠశాల కరస్పాండెంట్ పి.రఘునాథ్ అధ్యక్షత వహించారు. టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షులు రాజశేఖర్, కరివేముల మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్, టీడీపీ నాయకులు రాజగోపాల్‌గౌడ్, ఎఫ్ఆర్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ లావణ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే తప్పనిసరిగా ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. అలాంటి స్వభావాన్ని లావణ్యను చూసి నేర్చుకోవాలన్నారు. 2012, 2013 ఎస్ఎస్‌సీలో 9.7 మార్కులు సాధించి మండల టాపర్‌గా లావణ్య నిలిచిందన్నారు. అలాంటి విద్యార్థి ఇంటర్మీడియెట్, డిగ్రీ పరీక్షలు పూర్తి చేసి, హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుని ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో విజయం సాధించిందన్నారు. లావణ్యను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. లావణ్య ఇంకా ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, శ్రావణి, షబానా, లక్ష్మీ ప్రవంతి, రంగస్వామి, ఎస్ఎండీ బాషా, హేమలత పాల్గొన్నారు.

## మహిళా సెల్ ఫోన్ రికవరీ

: ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి



**ఆత్మకూరు, జనవరి 30, ప్రభావతార్త :** ఈనెల 27వ తేదీన ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ లో నంద్యాలకు బస్సులో ఎక్కుతుండగా పెద్ద కొట్టాల గ్రామానికి జాజం, రవణమ్మ అనే మహిళ సెల్ ఫోను పోయిందనే విషయాన్ని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ చేసి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ మహేశ్వర్ రెడ్డి రమణమ్మకు అందజేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ సేవలు అందిస్తామని వివరించారు ముఖ్యంగా ప్రజలు నేరగాళ్ల కదలికలపై అప్రమత్తంగా ఉండి తమ విలువైన వస్తువులు బంగారు ఆభరణాలు సెల్ ఫోన్లు డబ్బులు ఇతర విలువైన వస్తువులను బస్సుల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శాంతి భద్రతలే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు.

## మహాత్మా గాంధీ పేరు తొలగించడం అమానుషం : సిపిఐ



**ఆదోని విద్య, జనవరి 30, ప్రభావతార్త :** కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కి ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగించి ఏబిజి రాంజీ పేరును జోడించడం అమానుజమని ఇది జాతిని అవమానించడమేనని సిపిఐ నాయకులు అన్నారు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ పట్టణ సిపిఐ కార్యదర్శి వీరేష్ మండల కార్యదర్శి కలబావిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధానంలో భాగంగానే పేరు మార్చి పథకంలో పేదలకు ఉపయోగపడే అనేక విధానాలను తొలగించడం దారుణమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తూరు గంగన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి గోపాల్ ఆదోని 2 సహాయ కార్యదర్శి సత్యనారాయణ ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్ పుష్ప రాజులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల



**హొళగుంద, జనవరి 30, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ-2 కబీర్‌సాబ్, హెచ్ఎం యూనిస్‌బాషా ఆధ్వర్యంలో జీఎంఎస్‌కేలతో కలిసి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. బాలికలు, విద్యార్థినీలు తప్పనిసరిగా మహిళా చట్టాలు, నేరాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే బాల్య వివాహాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో పాటు బాల్య వివాహాల గురించి ఏదైనా సమాచారాం కావాలన్నా 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు. సైబర్ నేరంపై ఫిర్యాదుల కోసం 1930కు కాల్ చేసి ఫిర్యాదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, ఉపాధ్యాయినీ పాల్గొన్నారు.

# నాణ్యతతో పని చెయ్యాలి



**కర్నూలు, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు కర్నూల్ నుండి గుత్తి పోయే మార్గంలో వెంకన్న బావి దాటినాక సూరత్ చెన్నై హైవే రోడ్డు పనులను జరిగే ప్రాంతంలో పరిశీలించి ఈ విధంగా అన్నారు కర్నూలు నగరం అభివృద్ధి చెందుతుంది అందులో భాగంగానే కర్నూలుకు చేరువలో సూరత్ చెన్నై కొత్తగా హైవే రోడ్డు తయారవుతుంది సూరత్ చెన్నై హైవే కి రైతులు చాలామంది పొలాలు ఇవ్వడం జరిగింది కారణం ప్రజలకు రాకపోకల అంతరాయం లేకుండా సమయపాలన పాటించడానికి ఉపయోగకరంగా ఉంటుందని వందల ఎకరాలు ఇవ్వడం జరిగింది రైతులు ప్రజా శ్రేయస్ కొరకు ఉదార స్వభావం తోను తప్పని పరిస్థితుల లో ఇచ్చినారు రైతుల త్యాగాలు వృధా కాకుండా ప్రజలకు నాణ్యతతో కూడుకున్న బ్రిడ్జిలు టన్నెల్స్ రోడ్డు వేసి చరిత్రలో చెప్పుకునే విధంగా ఉండాలి అని లేకపోతే నిన్న మొన్న జరిగిన సంఘటనలు చూస్తే గుత్తి కర్నూలు వచ్చే మార్గంలో టన్నెల్ కృంగిపోయి న అప్పుడు ట్రాఫిక్ చాలా ఇబ్బందికరంగా నడిచింది దానికోసం టైం తీసుకుని సరి చేశారు మరి ఇప్పుడు అదే అవతల మార్గంలో ఆలాగే జరిగింది కారణం నాణ్యత అవగాహన ఆలోచన లేకుండా చేయడం వల్ల జరిగిందని తెలుస్తుంది ఇంకాప్రారంభం కాలేదు కనుక ప్రాణ నష్టం జరగలేదు అదే ప్రారంభమైతే కోట్లు ఖర్చుపెట్టిన పని ని ఇలా నాణ్యత లేకుండా ఒకవైపు రైతులు మరియొక వైపు కార్మికులు ప్రజలు తిని తినక పన్ను రూపం గా చెల్లించిన సొమ్ము వృధా కాకుండా ఉండాలంటే అక్కడ కాంట్రాక్టర్లు నాణ్యత లోపాలు లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు వ్యాపారస్తులకు ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలగకుండా భావితరాలకు చెప్పుకునే విధంగా నిర్మించాలని కోరారు ఇప్పుడు చేసే కాంట్రాక్టర్ కాకుండా వేరే కాంట్రాక్టర్ ఇస్తే మరీ బాగుంటుందని అన్నారు రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి రాముడు మల్లి మొదలగు వారు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి







**కర్నూలు మున్సిపల్, జనవరి 30, ప్రభాతవార్త:** రోడ్డు నియమ నిబంధనలు తప్పక పాటించాలని ప్రాంతీయ రవాణాధికారి ఎల్ భరత్ చవాన్ పేర్కొన్నారు. శుక్రవారం పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంజనీరింగ్ విద్యార్థులకు సిబ్బందికి రోడ్డు భద్రత గురించి వివరిస్తు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమారిటన్ రాహ్ వీర్ పథకం ద్వారా ఏదైనా అక్సిడెంట్ జరిగినప్పుడు మొదటి గంటలోగ గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్తితే రూ.25 వేలు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందిస్తుందని వ్యక్తిగతంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ఇయర్‌ఫోన్ మరియు బ్లూటూత్ వాడుతూ డ్రైవింగ్ చేయరా దన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని హెల్మెంట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్లు ఆర్‌వి మధుసూధన్, కె రవీంద్రకుమార్, ఎస్ నాగరాజ నాయక్, ఎంవి సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి బాబు కిశోర్, ఎన్ గణేష్‌బాబులు పాల్గొన్నారు.

## కిస్తీ పగలగొట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**బేతంచెర్ల, జనవరి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో కొలువైన శ్రీసయ్యద్ అల్లాబకాష్ ఖాద్రి దర్గా కీస్తి పగలగొట్టిన దుండగులను కఠినంగా శిక్షించి వాయిదా పడిన ఉరుసు ఉత్సవాలను యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని శుక్రవారం నిర్వాహకులు, గ్రామస్థులు దర్గా ముందు ఆందోళన చేపట్టారు. ఈనెల 30, 31, ఫిబ్రవరి 1 వరకు జరగాల్సి న ఉరుసు ఉత్సవాలు గుర్తుతెలియని దుండగులు కీస్తిని పగలగొట్టడంతో వాయిదా పడ్డాయి. దుండగులను శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉరుసు ఉత్సవాలు యధావిధిగా కొనసాగేలా చూడాలని కోరారు.

## చిట్యాలలో తాత లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు

**క్రిష్ణగిరి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాలు ఆదివారం నుంచి మంగళవారం వరకు అత్యంత వైభవంగా జరుగునన్నారు. ఉత్సవ కమిటీసభ్యులు, గ్రామపెద్దలు తెలిపారు. ఆదివారం రోజు గంధం, సోమవారం ఉరుసు, మంగళవారం కిస్తీ జరుగునన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింప బడునన్నారు. ఆటల పోటీలు, ఎద్దుల పందెం పోటీలు నిర్వహింప బడున న్నారు. మంగళవారం రోజు ఎద్దుల పందెం50వేలు, 30వేలు, 20వేలు, 10వేలు, 8వేలు, 6వేలు బహు మతులు అందజేస్తామన్నారు. సోమవారం రోజు కబడ్డీ పోటీలు నిర్వహింపబడునన్నారు. 20వేలు, 15వేలు, 10వేలు, 5వేలు బహుమతులు అందజేస్తామన్నారు. ఆదివారం రోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహింపబడునన్నారు. 15వేలు, 10వేలు, 8వేలు బహుమతులు అందజేస్తా మన్నారు. ఈ పోటీలను దాతల సహాకారంతో ప్రైజ్‌మణి అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పాల్గొనే భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహింప బడునన్నారు. ఈ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

## బండలాగుడు పోటీల్లో విజేత వెంకటగిరి ఎద్దులు



**క్రిష్ణగిరి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిదిలోని ఆలంకొండ గ్రామంలో దస్తగిరయ్య స్వామి ఉరుసు ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు నిర్వహించిన ఆరుపళ్ల ఎద్దుల పందెంపోటీల్లో కోడుమూరు మండలం వెంకట గిరి గ్రామానికి చెందిన శేషాంక్‌శ్రేయ ఎద్దులు 3872 మీటర్లు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. రెండవస్థానంలో నంద్యాల జిల్లా పెద్దకొట్టాల గ్రామానికి చెందిన బో రెడ్డి జనార్ధన్‌రెడ్డి ఎద్దులు నిలిచాయి. మూడవస్థానంలో బండి ఆత్మకూరు మండలం కాకా నూరు గ్రామానికి చెందిన నాగేశ్వరరెడ్డి ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో బేతంచెర్ల మండలం, గ్రామానికి చెందిన మేకల బానుజా ఎద్దులు నిలిచాయి, ఐదవ స్థానంలో డోన్ మ ండలం, సీసలగుంతల గ్రామానికి చెందిన మదన్‌మోహన్‌రెడ్డి ఎద్దులు నిలిచాయి. ఆరవస్థానంలో పత్తికొండ మండలం, గ్రామానికి చెందిన గిరియానాయక్ ఎద్దులు నిలిచాయి. వీరికి దాతలు, ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతోరూ30, 25, 15, 10, 6, 5వేలు బహుమతులు అందజేశారు.

## ఉపాధి హామి పథకంలో గాంధీ పేరు తొలగింపుపై సిపిఐ ఆంధోళన





**కోడుమూరు, జనవరి 30, ప్రభాతవార్త :** ఉపాధి హామి పథకంలో గాంధీ పేరును తొలగింపుపై శుక్రవారం కోడుమూరు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమం చేపట్టింది. శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం దగ్గర సిపిఐ నాయకులు వినతి పత్రంతో గాంధీ విగ్రహంకు అందించి నిరసన వ్యక్తం చేశారు. భారత దేశంలో బిజెపి ప్రభుత్వ పాలనతో కార్మిక రంగాలు అదోగతి పాలైయ్యావన్నారు. అంతే గాక వ్యవసాయ రంగాలు కుదేలు అయ్యావన్నారు. కూలీలకు ఉపాధి చూపేందుకు గత కా ంగ్రెస్ హయంలో అమలు చేసిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకంను ఏర్పాటు చేసిన పథకాల పేర్లను నేడు బిజెపి ప్రభుత్వం గాంధీ పేరును తొలగించి రామ్‌జీ పేరు పెట్టడం ఏమిటని సిపిఐ పార్టీ నాయకులు బిజెపి ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను సిపిఐ పార్టీ విజయవంతం చేసే విధంగా పోరాటాలకు నాందిపలికిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ నాయకులు హమాలి రాజు, శేషుకుమార్, ఎం.రాముడు, కుల్లాయి రాముడు, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, దాము, రవి, నాయుడు, మద్దయ్య, రమేష్, మహిళా నాయకురాలు సులోచనమ్మ పాల్గొన్నారు.

## 13,50,000 విలువైన చెక్కులను పంపిణీ : టిడిపి సీనియర్ ఉమాపతి నాయుడు



**ఆదోని క్రైమ్, జనవరి 30, ప్రభాతవార్త :** ఆదోని టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల తో ఈరోజు ఉమాపతి నాయుడు టీడీపీ కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.13,50,000/ విలువైన చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఇది కేవలం సంఖ్యల అంకె కాదు.. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబా లకు భరోసా ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి భారీ ఊరట. ఆర్థికంగా నిలబడలేని పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అండ ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో మొత్తం 367 మంది లబ్ధిదారులకు రూ. 1,17,79,841/ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావానికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మానవీయ దృక్పథానికి స్పష్టమైన నిదర్శనం. ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు నియోజకవర్గ ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ మీ వెంటనే ఉంటాను అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నార

## మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు । టౌన్ సీఐ



**ఆదోని క్రైమ్, జనవరి 30, ప్రభాతవార్త :** ఆదోని నిజాముద్దీన్ కాలనీ పరిధిలో ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 1టౌన్ సీఐ పి. చంద్రశేఖర్ , ఎస్ఐ బి. గోపాల్ రాజ్ , ఏఎస్ఐ త్రిపల్ నాయక్ పాల్గొని ఇటీవల అమల్లోకి వచ్చిన నూతన క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యమైన మార్పులను ప్రజలకు సులభమైన రీతిలో వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రజల హక్కులు, బాధ్యతలు, చట్టాల ఉల్లంఘన జరిగితే ఎదురయ్యే పరిణామాల గురించి అవగాహన కల్పించారు. చట్టాలను తెలుసుకుని, వాటిని కచ్చితంగా పాటిస్తూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రజలలో చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, పోలీస్ సిబ్బంది శేఖర్, దయాకర్, బసవరాజు, మల్లయ్య, శివకృష్ణలతో.. పాటు ఏరియా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కోర్సులను ప్రవేశపెట్టాలి



**కర్నూలు విద్య, జనవరి 30, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటిలో నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ వి వెంకటబసవరావుకు వినతిపత్రం అందజేశారు. శరత్‌కుమార్ మాట్లాడుతూ రాయలసీమ విశ్వ విద్యాలయంలో ప్రతిసంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు వరిస్టిలో లేకపోవడమే ప్రధానకారణమన్నారు. ప్రస్తుతం లా, ఎంఏ (జర్నలిజం) ఎంఈడి కోర్సులు రాయలసీమ యూనివర్శిటిలో వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారని తద్వారా విద్యార్థులకు అదనంగా ఆర్థికభారం పడుతుందని అవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి సామన్యకుటుంబాల విద్యార్థులకు లా, జర్నలిజం కోర్సులు కలగానే మిగిలిపోతున్నాయన్నారు. గతంలో యూనివర్శిటిలో ఎంఈడి కోర్సు ఉండేదని కాలక్రమేణ నిర్వాహణ లోపంతో మూసివేయడం జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో నైపుణ్యత లేక అనేక అవకాశాలకు దూరమవుతున్నారన్నారు. ప్రస్తుతం యూనివర్శిటిలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పరిధిని కేవలం తరగతి గదులకు పరిమితం కాకుండా దాని పరిధిని విస్తరించి సిబ్బందిని నియమించాలని వీసీని కోరారు. ఏఐఎస్ఎఫ్ యూనివర్శిటి నాయకులు అలీ, రాజు, హరిష్, నాగేంద్ర, సురేంద్ర తదితరులున్నారు.

## దేశానికి జాతిపిత చేసిన సేవలు మరువలేనివి

– కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియాన్ ఇర్ఫాన్, డాక్టర్ వలిబాష





**ఆదోనిలీగల్, జనవరి 30, ప్రభాతవార్త;** దేశానికి జాతిపిత మహాత్మాగాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియాన్ ఇర్ఫాన్, డాక్టర్ వలిబాష, మాలిక్‌బాషా, అల్తాఫ్ మనీఆర్‌వలి, అయాన్, మహమ్మద్ తదితరులు పిలుపు నిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్ర వారం జాతిపిత మహాత్మాగాంధీజీ 78వ వర్ధంతి సంద ర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.



**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో :** ఆదోని పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గాంధీజీ 78వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు కార్యదర్శులు సంజయ్, శశిదర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ బ్రిటీష్ వారితో అహింసా మార్గంలో పోరాడి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కృషి చేశారన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు పృథ్వీ, నాయకులు రవికుమార్, వెంకటేష్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

## ఉపాధిహామికి మోడీ ప్రభుత్వం తూట్లు



**కొత్తపల్లె, జనవరి 30, ప్రభాతవార్త:** గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లుపొడుస్తుందని కొత్తపల్లె సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివ యాదవ్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి భీమ లింగంలు అన్నారు. వారు శుక్రవారం కొత్తపల్లె బస్టాండ్ ఆవరణలో మహాత్మగాంధీ వర్ధంతి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సామూహిక సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామి పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఈపథకం వల్ల పేదప్రజలు ఆర్థికంగా మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగు తున్నారని రిజర్వుబ్యాంకు కితాబు ఇచ్చిందన్నారు. ఈపథకానికి జీబిజీ రాంజీ అనే పేరుమార్చి గ్రామీణ పేదల ఆర్థికపరిస్థితిపై దెబ్బకొట్టె ప్రయత్నం కేంద్రప్రభుత్వం చేస్తుందని ఈపని తక్షణమే మానుకొని పాతచట్టం మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. హమాలి యూనియన్ సభ్యులు బాలకృష్ణ, లింగమయ్య, వెంకటలింగం పాల్గొన్నారు.

## సమ్మెను జయపద్రం చేయండి..!



**ఆదోనిలీగల్, జనవరి 30, ప్రభాతవార్త;** ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజీమ్‌ఖాన్, సీఐటీయూ అధ్యక్ష కార్య దర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వీరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు బంద్‌కు సంబంధించిన కరపత్రాలను స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 10 గంటల వరకు కార్మికులతో పని చేయించాలని లేబర్ కోర్టులో పొందు పరచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును కొనసాగించాలి





**మంత్రాలయం, జనవరి 30, ప్రభాతవార్త;** ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మాగాంధీజీ పేరును కొనసాగించాలని, పథకం పేరు మార్చి నీరుగార్చడం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌యాదవ్, మండల కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మస్తాన్, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు అనీఫ్, రాజశేఖర్ అన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో పాటు రాష్ట్రాలకు 40 శాతం వాటా, కేంద్రానికి 60 శాతం వాటా వేయడం తగదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. పాత ఉపాధి హామీ పథకాన్నే కొనసాగించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. నాయకులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసులు, రంగన్న, కుబేర్‌నాయుడు పాల్గొన్నారు.

## త్రయంబకేశ్వరస్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్



**కౌతాళం, జనవరి 30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో వెలిసిన పార్వతీదేవి సమేత త్రయంబకేశ్వరస్వామి దేవస్థానంలో మూడో సంవత్సర వార్షికోత్సవ వేడుకల్లో ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ చెన్నబసప్ప, సోదరుడు కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు. శ్రీ వీరశైవ లింగాయత్ సంఘం వారి కోరిక మేరకు కౌతాళంలో వెలిసిన పార్వతీదేవి సమేత త్రయంబకేశ్వర దేవస్థానంలో వరుసగా 3వ సారి ఉరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ చెన్నబసప్ప అన్నదానం ఏర్పాటు చేయించారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శివయోగి శివాచార్య మహాస్వామి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు పొందారు. కాశీ విశ్వనాథ్, మంజునాథ్, సిద్ధు, రహిమాన్, లక్ష్మణ్ణ ఆచారి, సోమన్న, కోడిగుడ్ల రామంజి, పుగి నాగప్ప పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా బసవరాజు..



**కోసిగి, జనవరి 30, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కర్నూలు జిల్లా కార్యదర్శిగా బసవరాజు ఎంపిక చేసారు.. కోసిగి మండలం సజ్జలగుడ్డంగ్రామానికి చెందిన ఉప్పర బసవరాజు బిజెపి పార్టీలో చురుకుగా కార్యకర్తగా విధులు నిర్వర్తిసుండడం జరగడంతో ఈయనసేవలను గుర్తించి అధిష్టానం బసవరాజుకు జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగినట్లు తెలిపారు.. బసవరాజు జిల్లా బిజెపి కార్యదర్శిగా ఎంపిక కావడంతో కోసిగి మండల ఉప్పర సంఘం తరుపున ఆయనను కోసిగిలోఘనంగా సన్మానించారు.. ఉప్పర సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు కల్లుకుంట రమేష్, కోసిగి పట్టణ అధ్యక్షులు నరసింహులు, ఉప్పర డ్రైవర్ కృష్ణ, కోశాధికారి నెట్టికంటప్పల ఆధ్వర్యంలో బసవరాజును సన్మానించారు..

## ద్వితీయ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్‌కు బహుమతి





**గడివేముల, జనవరి 30, ప్రభాతవార్త;** నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన కెరియర్ ఎక్స్‌పో/ఎగ్జిబిషన్ వేడుకల్లో ఏపీ మోడల్ స్కూల్ గడివేముల విద్యార్థుల కెరియర్ డ్రెస్ కాంపిటీషన్‌లో 2వ బహుమతిని పొందారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శుక్రవారం తెలిపారు. ఈ వేడుకల్లో డీఈఓ జనార్ధన్‌రెడ్డి, ఏపీపీ నిత్యానందంరాజు, జీసీడీవో సువార్చల పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, సృజనాత్మకత ప్రదర్శనలతో న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. 2వ బహుమతి గెలుపొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని వారు అభినందించారు.

## 30 శాతం మధ్యతర భృతి (ఐఆర్) ప్రకటించాలి



**రుద్రవరం, జనవరి 30, ప్రభాతవార్త:** ఎస్టీయు దశలవారి ఉద్యమంలో భాగంగా పిఆర్సీని ఏర్పాటు చేసి తక్షణం 30 శాతం ఐఆర్ ప్రకటించి మేనిఫెస్టోలో పేర్కొన్న మెరుగైన పిఆర్సీ, సీపీఎస్ రద్దు తదితర పెండింగ్ బకాయిలను విడుదల, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామిలు ప్రభుత్వం అమలుచేయాలని ఎస్టీయు ఏపీ రుద్రవరం మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో సినియర్ అసిస్టెంట్ ఆదిశేషయ్యకు వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా సిపీఎస్ కన్వీనర్ సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్టీయు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 జిల్లా కేంద్రాల్లో తలపెట్టిన ధర్నాకు ఫిబ్రవరి 25 ఛలో విజయవాడ కార్య క్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్ అబిబుల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గురునాథ్, నరసింహరాజు, జిల్లా కౌన్సిలర్ ఉశేనయ్య, అబ్దుల్ షరీఫ్ పాల్గొన్నారు.

## జంబుల పరమేశ్వరీ మాత 13వ వార్షికోత్సవం



**రుద్రవరం, జనవరి 30, ప్రభాతవార్త:** రుద్రవరం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీజంబులాపరమేశ్వరీ మాత 13వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 2026 ఆదివారం నిర్వహించ బడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి పంచామృతాభిషేకాలు మరియు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈవేడుకల్లో భాగంగా ముఖ్యంగా నిర్వహించబడే వృషభరాజముల బండలాగుడు పందెములు ప్రధాన అకర్షణగా నిలువనున్నాయన్నారు. ఈపోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.15 వేలు, నాల్గవ బహుమతిగా రూ.10 వేలు, 5వ బహుమతి రూ.5 వేలు, 6వ బహుమతి రూ.4 వేలను దాతల సహాకారంతో అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాత్మికతతో పాటు వినోదాన్ని పెంచేందుకు పట్టాభిరామ కోలాట బృందంచే కోలాట వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.

## స్పర్శ కుష్టు వ్యాధి నివారణపై ర్యాలీ, అవగాహన..



**కోసిగి, జనవరి 30, ప్రభాతవార్త :** కుష్టు వ్యాదిని స్పర్శతో గుర్తించి దానిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి ఉంటుందని మెడికల్ అధికారి డాక్టర్ ఇబ్రహీం అన్నారు.. శుక్రవారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన స్పర్శ లెప్రసి అవగాహన కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది ర్యాలీని చేపట్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. డాక్టర్ ఇబ్రహీమ్ మాట్లాడుతూ కుష్టు రోగుల పట్ల వివక్షతను అంతం చేసి గౌరావాని న్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందనా న్నరు.. ఇందులో భాగంగానే గాంధీజీ వర్ధంతి రోజు నుండి ఫిబ్రవరి 13 వరకు ఈ కార్యక్రమాలను ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. అనంతరం స్థానిక కోసిగి పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభను నిర్వహించారు.. అలాగే ఆసుపత్రి నుండి వైయస్సార్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీని చేపట్టారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఈశ్వరమ్మ, పిహెచ్ఎన్ కోటేశ్వరమ్మ, ఎంపిహెచ్ఓ శ్రీనివాసులు, ఎల్లప్ప, సూపర్‌వైజర్ రాముడు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశలు, పంచాయతీ సిబ్బంది తదితరులు హాజరై ప్రతిజ్ఞ చేసారు..

## గాంధీ విగ్రహానికి నివాళులు



**పత్తికొండ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు సోమ్లా నాయక్, టిడిపి నలక దొడ్డి గ్రామ అధ్యక్షులు బత్తిన రాజశేఖర్, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పత్తికొండ లోని నాలుగు స్తంభాల కూడలి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితం అహింస, శాంతి, సమానత్వం అనే మార్గాలను చూపుతాయని, గాంధీజీ మార్గం దేశ భవిష్యత్తుకు శిరోధార్యం అని, మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన హరి వర్ధన్, శ్రీను, రవి, తేజ పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**గడివేముల, జనవరి 30, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గడివేముల పోలీసులు అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలు, కళాశాలల్లో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు విద్యార్థినీ, విద్యార్థులతో ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసులు మాట్లాడారు. బాలికలు, విద్యార్థినీలు తప్పనిసరిగా మహిళా చట్టాలు, నేరాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే బాల్య వివాహాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో పాటు బాల్య వివాహాల గురించి ఏదైనా సమాచారం కావాలన్నా 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు. సైబర్ నేరంపై ఫిర్యాదుల కోసం 1930కు కాల్ చేసి ఫిర్యాదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, ఉపాధ్యాయినీ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి

**: ఉర్దూ యూనివర్సిటీ పనులు పునఃప్రారంభం**
**– మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్ జనవరి 30 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణం అప్పుడే పూర్తయ్యేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఓర్వకల్లు సమీపంలో ఉర్దూ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఆయన భూమి పూజ చేసి పునఃప్రారంభించారు. ఈ యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటికే రూ.1 కోటి విరాళం అందించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే అనేక ప్రాజెక్టులను నిలిపివేశారని, అందులో ఉర్దూ యూనివర్సిటీ, బీసీ భవన్, కాపు భవన్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీటిపై వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని, విద్యా రంగంలో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కీలక మార్పులు వస్తున్నాయని అన్నారు. దావోస్ పర్యటనలో ఏపీని విస్తృతంగా ప్రమోట్ చేశామని తెలిపారు. కర్నూలు జిల్లాకు భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నామని, ఇప్పటికే రూ.10 వేల కోట్ల పెట్టుబడుల పనులు ప్రారంభమయ్యాయని, రానున్న రోజుల్లో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి భరత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీకే సింగ్, రిజిస్ట్రార్ లోక్‌నాథ్, వైస్ ఛాన్సలర్ షావలి ఖాన్, విక్రమ్ సింగ్, మన్సూర్ అలీ ఖాన్, జహంగీర్ భాష్, అబ్బాస్, నౌషాద్, అబ్దుల్ హమీద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# సర్వ సమస్యలకు మనిషి దేహమే.. కారణం



**– భక్తి శ్రద్ధలతో శ్రీ సిద్దారుఢా స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు..**

**కోసిగి, జనవరి 30, ప్రభాతవార్త :**
పావ పంకిలమైన ఈ విశ్వంలో సర్వ సమస్యలకు మానవ దేహమే కారణమని, అందుకే మానవ జీవితం ఆధ్యాత్మికతతోనే పావనం అవుతుందని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి నడుచుకుంటే జీవితం ధన్యమవుతుందని, పరమపూజ్య గురువులైన శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి అన్నారు. శుక్రవారం కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన శ్రీ సిద్దారుఢా స్వామి దేవాలయంలో దశమవార్షికోత్సవపు ఆధ్యాత్మిక ప్రసంగాలు, సకల పూజలను నిర్వహించారు.. ముందుగా స్వామిజీచే ధ్యాన స్థూపంతో పాటు, మహ జ్యోతిని ప్రజ్వాలింప చేసారు.. ఈ సందర్భంగా పాల్గొన్న స్వామిజీ ప్రసంగిస్తు నిత్యం దైవ నామస్మరణతోనే ఆ రోజును ప్రారంభించాలని, ఏ పని చేసినా దేవుడిని తలుచుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి సమస్య అనేదే మానవ దేహంతోనే కారణమవుతుందని, దీనిని జయించిన నాడే మనిషి పరిపూర్ణుడు అవుతాడన్నారు.. అంతేకాక ఈనాటి తరానికి ముందుగా ఉండే పెద్దలైన వారు ఈ విషయంలో మార్గదర్శులుగా ఉండాలన్నారు. పిల్లలు అనుసరించేలా సత్య మార్గంను తమ చర్యల ద్వారా చూపించాలన్నారు. ముందు తరాల వారికి ఈ చర్యలు శుభసూచికంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు. దేవుడు ప్రతి మనిషిలో ఉంటాడని, కానీ మనిషి విధానం బట్టి దేవుడిని గుర్తించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు దైవ ద్యానంలో ఉండాలని, మతాలన్నీ సర్వ ధర్మాన్ని చూచిస్తాయన్నారు..పాప కార్యాలను వీడి నిత్యం దైవ స్మరణ చేసి తమ భక్తిని చాటుకోవాలన్నారు.. అంతేకాక అన్ని మతాల్లో పూజలు, ధ్యానం ఒక్కటేనని వివరణ ఇచ్చారు...ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సద్గురు శివానంద మహా స్వాములు, ముకుంద కృష్ణమూర్తి, కుమార రాజా, జేరుబండ నరసింహులు, తిమ్మయ్య, కోసిగి భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.



# అమర వీరుల దినోత్సవం సందర్భంగా.. భరతమాత ముద్దుబిడ్డలు.



**కర్నూలు సీటీ జనవరి 30 ప్రభాతవార్త :**
సత్యమే తన మా టఅహింసను కోరే ప్రతి చో టశాంతియే తన బాట ఉప్పు సత్యాగ్రహం చేపట్టాడట విదేశీ వస్త్రాలకు చెప్పాడు టాటా స్వతంత్రత భారత్ తను కోరేనట జై భారత్,జై హింద్ వినిపించే తన నోట.గాడ్సే బుల్లెట్టుకు బలైంది ప్రాణం. దేశం కోసం ఎందరో చేశారు రణం దేశ భక్తి దాగివుందిలే మన కణకణం. తీర్చుకున్నారు భరత మాత రుణం.ఎందరో స్వాతంత్ర సమర యోధులు భరత మాత నుదుటన తిలకం అయ్యారు భరతమాత ముద్దుబిడ్డలు. భారతమాత పాదాలపై జారిపడ్డ కుసుమాలు. స్వేచ్ఛా గాలులకు అద్దారు గంధాలు.దేశ స్వేచ్ఛావాయువువు కోసం తమ ప్రాణాలను చిరునవ్వుతో భారతి పాదాల చెంత ఉంచిన అమరవీరులకు నా అక్షరాంజలి. జై హింద్.
హసీనా బి యస్. జి.టి టీచర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లూరు గ్రామం నందికొట్కూరు మండలం నంద్యాల జిల్లా

# లడ్డు పై కల్తీ, జరిగిందంటూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి ప్రభుత్వం



**కర్నూలు అర్బన్ జనవరి 30 ప్రభాతవార్త :**
భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డుపై విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ కృష్ణానగర్ లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ నేతలు దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని మండిపడ్డారు.శ్రీవారి లడ్డులో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ ఎంక్వయిరీలో తేట తెల్లం అయ్యిందని, అందుకే ఇక్కడ ప్రత్యేక పూజలు చేసి టెంకాయలను కొట్టామని తెలిపారు. సనాతన ధర్మం పేరుతో మెట్లు కడిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని, పవన్ కళ్యాణ్ తన ఆత్మను శుద్ధి చేసుకుని నోరును కడుక్కోవాలని వారు సూచించారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పై చంద్రబాబు పవన్ కళ్యాణ్ నీచ రాజకీయాలకు పాల్పడ్డారని వారు విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రజలను మభ్య పెట్టారని తెలిపారు.నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలో గ్రావెల్ తో పాటు మద్యం అమ్మకాలలో తెలుగుదేశం పార్టీ నేతలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని చివరికి అధికారుల బదిలీల్లో కూడా వసూలు పాల్పడుతున్నారని కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు.తనను కబ్జాదారుడు అంటూ మాట్లాడిన టిడిపి నేతలు రెండు సంవత్సరాలలో తనపై ఎంక్వయిరీ చేసి నిజ నిజాలు తేల్చాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ ఆర్సిపి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త దారా సుధీర్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంకర వెన్నుముకకు కిమ్స్‌లో విజయవంతమైన శస్త్రచికిత్స

**: రోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం**



**కర్నూలు హాస్పిటల్ జనవరి 30 ప్రభాతవార్త**
వంకరగా ఉన్న వెన్నుముక కారణంగా నడవలేక, తలనొప్పి మరియు వెన్నునొప్పితో కొన్నేళ్లుగా బాధపడుతున్న ఓ చిన్నారికి కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో అత్యాధునిక పద్ధతిలో విజయవంతంగా వెన్నుముక శస్త్రచికిత్స నిర్వహించారు. కర్నూలు జిల్లా వామసముద్ర గ్రామానికి చెందిన 18 సంవత్సరాల చిన్నారి గతంలో 2019లో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని కిమ్స్ హాస్పిటల్ వెన్నుముక సర్జన్ డాక్టర్ షేక్ మన్నన్ తెలిపారు. ఇటీవల కిమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాధారణ జీవితం గడపవచ్చని డాక్టర్ మన్నన్ పేర్కొన్నారు. శస్త్రచికిత్సలో అనస్తీసియా డాక్టర్ భువన శృతి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కిరణ్ కుమార్, క్రిటికల్ కేర్ డాక్టర్ రాజేష్ రెడ్డి సహకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ రీజినల్ సీఓఓ సిద్దారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కరివేలన సత్రం.. కూల్చారు..!



**నంద్యాల, జనవరి 30,ప్రభాతవార్త ప్రతినిధి :**
హిందు దేశములో ఉండి హిందుజాన్ని కూటమి ప్రభుత్వం మంట కలుపుతోందని శ్రీశైలం మాజీ యంయల్ఎ శిల్పాచక్రపానిరెడ్డి అరోపించారు. శుక్రవారము నంద్యాలలో పద్మావతినగరులోఉన్న తన కార్యాలయంలో పార్టి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశము నిర్వహించారు. అయన కూటిమి ప్రభుత్వంపై పలు అరోపనలు చేశారు. కూటిమి నాయకులు ఏమి మాట్లాడుతున్నారో ఎలా ప్రవర్థిస్తున్నారనేది ప్రజలందరు చూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా సనాతన దర్మము అంటు గొప్పలె చెబుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు కూడా శ్రీశైలం జరుగుతున్న దుర్మార్గమైన చర్యలు కనిపించడము లేదా అంటు ప్రశ్నించారు.ముఖ్యంగా తన నియోజక వర్గంలో ఉన్న నాటా అగ్రహారమునే నేడు కరివేన గ్రామంల పిలుస్తున్నారు. ఇక్కడ 18889కరివేన సత్రము ఉండేదని అందులో అతిముఖ్యంగా బ్రాహ్మణులు మాత్రమే ప్రత్యేకత ఉండేదన్నారు.ఇక్కడ స్వామి వారికి శివరాత్రి సమయంలోనే పూజలు చేసేవారు అంటు శివరాత్రికి మందుకు 3 రోజులు ముగిసిన పిదప 2 రోజులు పూజలు చేసేవారని చెప్పారు. గతంలో రోడ్డు మార్గంవాహనాలు లేని సమయంలో బ్రాహ్మణులు బోజనలు లాంటి ఏర్పాటు చేశారని చెప్పారు. శ్రీశైలం దేవస్థానములోనికమిటి అనుమతితో 95 సెంట్ల స్థలము వారికి కేటాయించారు. అయితే నాటి యన్‌టిరామారావు చోరవతో కొంత స్థలము దేవస్థానము స్వాదీనము చేసుకోగా మిగతా స్థలములో కరివేన బ్రాహ్మణుల సత్రము కట్టించారు. అ సత్రము కూల్చడమంటే కుటమి నాయకులు హిందుజము మీద ఎంత గౌరవము ఉందే మీకే అర్థము అవుతుందని చెప్పారు. శ్రీశైలం కూల్చిన కరివేన సత్రము గోడను దేవస్థానమే తిరిగి కట్టించాలని లేని పక్షంలో ఇది ఇంతటితో వదలమని మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి దర్నాలు చేస్తామని చెప్పారుజిల్లా అద్యక్షులు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మి మోస పోయారని అరోపించారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**-జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**
పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొనా న్నరు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకకు పోలీస్ సంక్షేమ దివస్ (గివెన్స్ డే) కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 10 మంది పోలీస్‌సిబ్బంది హోంగార్డ్సు వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలిపారు. సిబ్బంది నుండి వినతులు స్వీకరించిన వారి సమస్యలను అడిగి తెలుసుకన్న జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కారాలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తు పోలీస్ వేల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యలు తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయ్యటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# తూనికల్లో అవకతవకలు

**: రూ.70 వేల జరిమానా**



**కర్నూలు అర్బన్ జనవరి 30 ప్రభాతవార్త**
కర్నూల్ మార్కెట్ యార్డు నందు కార్యదర్శి ఆర్. జయలక్ష్మి మరియు తూనికలు–కొలతల శాఖ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్ గ తమ సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డులోని కాటాలను మరియు కాటాలకున్న శీలులను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా షాప్ నెంబరు 28లో ఉన్న శ్రీ కృష్ణవేణి ట్రేడర్స్ వారి కాటాను పరిశీలించగా,కాటాకు ఉన్న శీలు అన్లాక్ చేయబడి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనితో తూకాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు నిర్ధారించిన తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు సంబంధిత వ్యాపారిపై చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శ్రీ కృష్ణవేణి ట్రేడర్స్ వారికి తూనికలు మరియు కొలతల శాఖ వారు రూ. 70,000/ జరిమానా విధించారు. రైతులకు నష్టం కలగకుండా, తూకాలలో ఎలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మార్కెట్ యార్డులో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

# విమాన రాకపోకలకు.. ఆటంకాలు కలుగకూడదు

**: ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు**



**కర్నూలు,జనవరి 30,ప్రభాతవార్త :**
కర్నూలు విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కర్నూలు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయం సమీపంలో నిర్ణయించిన 20 కిలోమీటర్ల పరిధిలో ఎత్తైన భవనాలు, విండ్ మిల్స్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. విమానాశ్రయానికి వెళ్లేందుకు, రావడానికి రోడ్డు కనెక్టివిటీ మెరుగుపర్చాలని, చుట్టుపక్కల గ్రామాల్లో మృత పశువుల కళేబరాలు పడవేయకుండా అవగాహన కల్పించి పక్షులు విమానాశ్రయం పరిసరాలకు చేరకుండా చర్యలు తీసుకోవాలని విమానాశ్రయ డైరెక్టర్‌ను ఆదేశించారు. విమానాశ్రయం పరిసరాల్లో ఉన్న పరిశ్రమలు, మైనింగ్ ప్రాంతాల నుంచి దుమ్ము, పొగ వెలువడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. విమానాశ్రయ పరిసరాల్లో పచ్చదనం పెంచి పరిశుభ్రతను కాపాడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విమానాశ్రయ డైరెక్టర్ విద్యాసాగర్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్‌వో భాస్కర్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్, ట్రాన్స్కో డీఈ సుబ్బన్న, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు, ఇండిగో మేనేజర్ ఖాజా మొయిద్దీన్, బీఎస్ఎన్ఎల్ ఏజీఎం శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ నాగరాజు, ఐబి పుష్పరాజు, విమానాశ్రయ ఇన్‌స్పెక్టర్ కంబగిరి రాముడు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా

**: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**డోన్ రూరల్ జనవరి 30 ప్రభాతవార్త :**
డోన్ పట్టణంలోని సమస్యలు ఏమున్న వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో సుడిగాలి పర్యటన చేసి వంటశాలలు పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా సక్రమంగా మధ్యాహ్న భోజనం చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థులను కూడా సక్రమంగా భోజనం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు స్కూల్ భవనాలను కూడా పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు ఉంచారు అనంతరం మండలంలోని మల్లంపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం చేపట్టారు ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ కర్తవమని ప్రజలకు హామీ ఇచ్చారు కార్యక్రమానికి వస్తున్నారని తెలుసుకున్న మల్లంపల్లి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గాంధీ చూపిన మార్గం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- టీడీపీ యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్**



**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**
అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించిపెట్టిన మహనీయుడు మహాత్మ గాంధీ అని ఆయన చూపిన మార్గం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ యువ నాయకుడు ఎన్ఎండి ఫియాజ్ పేర్కొన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి 94 ధరఖాస్తులను స్వీకరించినట్లు జిలా ్ల కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్వో రామునాయక్, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొని ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై ధరకాస్తులు సమర్పించారని వాటన్నింటిని సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. జిల్లాస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖలకు నివేదిస్తామన్నారు. రెవన్యూ, వైద్య ఆరోగ్య, విద్యాశాఖల నుంచి అత్యధికంగా సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగుల సమస్యల తదితర అంశాలకు సంబంధించి మొత్తం 94 ఆర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కార్యక్రమంలో స్వీకరించిన కొన్ని ధరఖాస్తులు నంద్యాల వైద్యకళాశాలలో జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికై 10 నెలలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికి ఇప్పటి వరకు వేతనాలు చెల్లించలేదని తమ పేర్లను అప్కాస్‌లో నమోదుచేసి వేతనాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె చక్రనాయక్ గతంలో అనంతపురం జిల్లాలో జరిగిన ప్రభోద ఆశ్రమ ఘర్షణ కేసులో ఆరెస్టు అయి సస్పెన్షన్‌కు గురయ్యానని ఆ కాలాన్ని అర్ధవేతన సెలవుగా పరిగణించి నిలుపుదల చేసిన ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకున్నారు.

# గాంధీ అడుగుజాడల్లో నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు



**కర్నూలు మున్సిపల్, జనవరి 30, ప్రభాతవార్తః**
గాంధీజి అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని డిప్యూటి కమిషనర్ సతీష్ కుమార్‌రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈసందర్భంగా డిప్యూటి కమిషనర్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన జాతిపిత మహాత్మగాంధీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అహింస శాంతి నినాదాలతో బ్రిటిష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టిన ఘనత మహాత్మగాంధీకి దక్కుతుందన్నారు. సత్యం, నైతిక విలువలు, దేశభక్తి వంటి సిద్ధాంతాలు నేటి యువత జీవితానికి దిశానిర్దేశం చేయగలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దాం

**: బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో2,500 సభ్యత్వాలు**
**: రాయలసీమ ఇంచార్జి సన్నపు రెడ్డి దయాకర్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గంలో దశ దిశ కార్యక్రమం విజయవంతం జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**



**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త**
బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న,దశ దిశ, కార్యక్రమం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగింది ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ రాయలసీమ ఇన్చార్జి సన్నపురెడ్డి దయాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు, అభిరుచి మధు, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ జిల్లా జనరల్ సెక్రెటరీ శివకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మాయలూరి వెంకటేశ్వర్లు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బుడ్డా శ్రీకాంత్ రెడ్డి మల్లెల కృష్ణారెడ్డి హాజరయ్యారు ముందుగా మోమిన్ షబానా ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయం నుంచి గౌడు సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెల్లి బిజెపి జెండాను ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి శ్రీశైలం నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు బిజెపి సభ్యత్వాలు మోమిన్ షబానా 2,500 చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడే విధంగా బిజెపి కండవా వేసుకున్న ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొనియాడారు దిశా, దశా కార్యక్రమాలతో, ప్రజల్లో ఎంతో ఉత్సాహం నింపే విధంగా పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అర్హులైన లబ్దిదారులకు అందించే విధంగా కార్యకర్తలు ఉండాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై బిజెపి పార్టీ నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెలుగోడు రాజశేఖర్ రెడ్డి బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మహానంది మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ శ్రీశైలం మండల అధ్యక్షుడు చదువుల శీను ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు